
APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 13 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 280 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



పాక్, టిబెట్‌లలో భూకంపం

2 లో..



భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

2 లో..




# విజయ సింధూరం!




- భారత్ ఆపరేషన్ సింధూర్ సక్సెస్
- ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి
- పాక్ పౌరులకు నష్టం కలగుండా దాడులు
- ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం
- అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు
- ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆప రేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జర గలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్ధవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే

మిగతా 2వ పేజీలో..

# నేల పాకించాం!



- ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం
- ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం
- మీతో చర్చలంటూ సాగితే ఉగ్రవాదం..పివోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లూ..రక్తం కలసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రతండాలను తుదముట్టించాం
- ఉగ్రవాదులకు అండగా నిలిస్తే... ఇలాగే సమాధానం ఇస్తాం
- త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్ధమే
- మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం





**న్యూఢిల్లీ - నీలగిరివార్త :**

ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్ర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్దంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూ భాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటామిన అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరి గితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమ న్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశా రు. టెర్రరిజం,భారత్‌పై దాడులు, అమా యక ప్రజల ఉచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పలహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను

మిగతా 2వ పేజీలో..

## భారత్,పాక్ డిజిఎంఎల స్థాయి మీటింగ్

**తాజా పరిస్తితుల్లో కాల్పుల విరమణపై చర్చలు**

**న్యూఢిల్లీ :**

సీజ్ ఫైర్ ఒప్పందం జరిగిన రెండు రోజుల తర్వాత ఇవాళ జరిగిన భారత్-పాకిస్థాన్ డిజిఎంఎల చర్చలు ముగిశాయి. హాట్‌లైన్ ద్వారా భారత్-పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేషన్స్ అధికారులు చర్చలు జరిపారు. సుమారు గంటపాటు కొనసాగిన ఈ భేటీలో కాల్పుల విరమణ విధివిధానాలపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. పలు ప్రతిపాద నలను ఇరు దేశాలు ఈ సమావేశంలో పెట్టినట్టు- సమాచారం. ఈ చర్చల్లో ఇరు దేశాలసౌనికాదికారులు పాల్గొన్నారు. భారత్ నుంచి లెఫ్టినెంట్

మిగతా 2వ పేజీలో..

## పాక్ మరోమారు కాల్పుల ఉల్లంఘన

**కాశ్మీర్‌లో రాత్రి డ్రోన్లతో దాడి...తిప్పికొట్టిన బలగాలు**



**న్యూఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్ అనంతరం ఇరు దేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి పాకిస్థాన్ తాజాగా తూట్లు పొడిచింది. సోమవారం రాత్రి జమ్మూ కాశ్మీర్‌లోని సాంబా సెక్టార్‌లోకి పాకిస్థాన్ సైన్యం కాల్పు లకు తెగబడింది. సాంబాతో పాటు కథువా, ఆర్ఎస్ పుర, ఉదంపూర్ తదితర ప్రాంతాల్లో డ్రోన్లుతో పాకిస్థాన్ దాడికి దిగింది. వీటిని భారత్ సైన్యం తిప్పికొట్టంది. మరోవైపు ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగం కొన్ని నిమిషాలకే పాక్ ఈ తరహా చర్యలకు దిగింది. ఇక పాకిస్థాన్‌తో సరిహద్దులుగా ఉన్న పంజాబ్ జిల్లాలతోపాటు- రాజస్థాన్‌లోని పలు జిల్లాల్లో బ్లాక్ అవుట్ విధించారు. ఇంకో వైపు భారత్, పాకిస్థాన్‌లకు చెందిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్ సోమవారం నిర్వహించిన కీలక భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సరిహద్దుల్లో కాల్పులు, కవ్వింపులు

మిగతా 2వ పేజీలో..



## మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

**భారత్ కూల్చివేతపై పాక్ స్పందన**

**ఇస్లామాబాద్ :**

ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలి సిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీక రించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి

మిగతా 2వ పేజీలో..



## కగార్ ఆగడంతో మావోల దుశ్చర్య

- ఇన్‌ఫార్మర్ల నెపంతో నలుగురి హత్య
- మావోల మృతదేహాలు బంధువులకు అప్పగింత

**భద్రాచలం :**

ఆపరేషన్ కగార్ ఆగిపోవడంతో ఛత్తీస్ గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయి స్టులు రెచ్చిపోయారు. జిల్లాలోని వేర్వేరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇన్ఫార్మర్ల నెపంతో ఆదివారం రాత్రి నలుగురు వ్యక్తులను కిరాతకంగా హత్య చేశారు. ఒకే రోజు జరిగిన ఈ ఘటనతో ఆయా ప్రాంతాల్లోని ఆదివాసీలు బెంబేలెత్తిపోతున్నారు. ఈ ఘటనలపై పోలీసులు విచారణ చేపట్టారు. ఇకపోతే తెలంగాణ-

మిగతా 2వ పేజీలో..

## ఈటెల భాష మార్చుకోవాలి


- సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు
- మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్- నీలగిరివార్త :**



మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారు ణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభ వన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లా డారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాల యాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నిం చారు. బీఆర్ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరో పించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీ- ఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. విమర్శలు చేసేమందుకు జాగ్రత్తగా మాట్లాడాలని

మిగతా 2వ పేజీలో..



## నేడు పాలిసెట్

**నిముషం ఆలస్యం అయినా అనుమతి లేదు**

**హైదరాబాద్ :**

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇం జనీరింగ్, వ్యవసాయ, ఉద్యా నవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మం గళవారం పాలిసెట్ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం

మిగతా 2లో..



## జూన్ నెలాఖరుకు ఎంసెట్ కౌన్సిలింగ్

**హైదరాబాద్ :**


రాష్ట్రంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ జూన్ నెలాఖరు లేదా జులై మొదటి వారంలో ప్రారంభ మయ్యే అవకాశం ఉందని విద్యాశాఖ వర్గాలు

మిగతా 2లో..

## గవర్నర్‌తో సిఎం రేవంత్ భేటీ

**ఆర్టీ కమిషన్ల నియామకం..అందాల పోటీలపై వివరణ**

**హైదరాబాద్- నీలగిరివార్త :**



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తు తం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు- తెలుస్తోంది.దీంతో పాటు- ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు

మిగతా 2వ పేజీలో..

## హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

- చెప్పినా వినని వారిని సైకో అంటారు
- ఈటెల రాజేందర్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్- నీలగిరివార్త :**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా మండిపడ్డారు. హైడ్రాతో ముఖ్యమంత్రి దారుణంగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. 1965లో అల్వాల్ లో 50 ఏళ్ల క్రితం ఏర్పడ్డ ఓ కాలనీ ఉంది.. ఈ కాలనీకి ఇంటింటికీ నోటీసులు ఇవ్వడమే కాకుండా.. చివరికి గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోంది అని గుర్తు చేశారు. బాలాజీ నగర్, అరుందతి నగర్ లో ఇలా ఉంది పరిస్థితి.. ఇక, ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. నేను ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటా నంటున్నాడు.. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చిన

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో
- లక్షా 75 వేల ఎకరాలను కుదవ బెట్టే యత్నంలో సిఎం
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**



తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేత్రపత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరో వైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైద రాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.రేవంత్ ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభు త్వ అప్పులు, వ్యయంపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించ పరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐ ఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచా రని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు

మిగతా 2వ పేజీలో..



## ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ దందా

- 106 కిలోల గంజాయి సీజ్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

హైదరాబాద్ అడ్డాగా మరోసారి భారీ డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. తాజాగా ఉప్పల్ లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం మీడియాకు ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు. ఉప్పల్‌లో 106 కిలోల గంజాయి సీజ్ చేసుకున్నామని

మిగతా 2వ పేజీలో..

## బిఆర్ఎస్, బిజెపి రెండూ ఒక్కటే

- ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు
- వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

**ఖమ్మం- నీలగిరివార్త :**



బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే నని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొ కరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడ తారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే

మిగతా 2వ పేజీలో..




## నలుగురు సమాచార కమిషనర్ల నియామకం

- సిపిఆర్వో ఆయోధ్యరెడ్డికి అవకాశం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఆర్టీఐ కమిషనర్లుగా కొత్తగా నలుగురిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. పీవీ శ్రీనివాసరావు, మోసిన పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డిలను నియమించింది. ఏడు గురిని ఇన్ఫర్మేషన్ కమిషనర్లుగా నియమి స్తారనే వార్తలు వచ్చాయి. అయితే ప్రభుత్వం నలుగురిని నియమించింది. వీరిలో ఖమ్మం జిల్లాకు

మిగతా 2వ పేజీలో..

నీలగిరి వార్త
మంగళవారం
13-05-2025

## పెళ్లి వాహనాన్ని ఢీకొన్న ట్రక్కు

**ప్రమాదంలో 13మంది దుర్మరణం**

**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 13 మంది మృతి చెందగా.. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. రాయ్‌పూర్ బలోద బజార్ దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వస్తున్న ప్యాసింజర్ వాహనాన్ని అతి వేగంగా వస్తున్న ట్రక్కు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 9 మంది మహిళలు, నలుగురు చిన్నారులు మృతి చెందారు. ప్రమాదంలో 30 మంది గాయపడ్డారని, వారిని ఆస్పత్రికి తరలించినట్లు రాయ్‌పుర్ ఎస్పీ లాల్ ఉమ్మెద్ సింగ్ వెల్లడించారు. ఓ వివాహ వేడుకకు వెళ్లి చౌతియా ఛత్తీ నుంచి రాయ్‌పూర్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- రాయ్‌పుర్ ఎస్పీ లాల్ ఉమ్మెద్ సింగ్ తెలిపారు. కాగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు- సమాచారం.

## బిఆర్ఎస్, బిజెపి రెండూ ఒక్కటే

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు- చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16-17 కిలోమీటర్ల రి-టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ- రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు-ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించా మన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

## నలుగురు సమాచార కమిషనర్ల నియామకం

మొదటి పేజీ తరువాయి

చెందిన పీవీ శ్రీనివాస్‌రావు సీనియర్ జర్నలిస్టు కాగా యదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన అయోధ్యరెడ్డి సీఎం సీపీఆర్వోగా ఉన్నారు. మైనార్టీ కోటాలో పర్వీన్ మొహిసిని ప్రభుత్వం ఎంపిక చేసింది. మే 5న ఆర్టీఐ చీఫ్ కమిషనర్‌గా చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన చంద్రశేఖర్‌రెడ్డి ఏప్రిల్ 30 వరకు పీసీసీఎఫ్‌గా, అంతకుముందు సీఎంవో సెక్రటరీగా పనిచేశారు. చంద్రశేఖర్ రెడ్డి స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బోరెగాన్ గ్రామం. గత రెండేండ్లుగా సమాచార కమిషన్‌లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో దాదాపు 10,688 ఆర్టీఐ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆలస్యంపై సుప్రీంకోర్టు 2025 జనవరిలో ఆందోళన వ్యక్తం చేసి, నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే గత కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చేసేందుకు ఎంపిక చేసిన వారి జాబితాను రాష్ట్ర సర్కారు రాజ్‌భవన్‌కు పంపింది. రాజ్‌భవన్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో కమిషనర్లను నియమించింది.

## నేడు పాలిసెట్

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ -2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది దరఖాస్తు చేసుకున్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు.

## ఈటెల భాష మార్చుకోవాలి

మొదటి పేజీ తరువాయి

అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆయన ఏ కులం అనేది క్లారిటీ- ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజా లేక రెడ్డి నా అనేది.. బీజేపీలో పదవులు రాలేదని మాపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఈటల అంటే నాకు కొంచెం గౌరవం ఉండేది.. కేసీఆర్, ఈటల వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలైంది అని ఆరోపించారు. నువ్వు భూములు కబ్జా చేయలేదా? కేసులు లేవా? అని అడిగారు. నీ హయంలోనే కదా భూములు కబ్జా అయ్యింది.. బీజేపీలో ఈటల ఇమడలేక పోతున్నారు.. కేసీఆర్ వైపు ఈటల చూస్తున్నట్టు ఉంది ఆయన మాటలు చూస్తుంటే.. సీనియర్ నాయకుడివి... సీఎం మీద అట్లా మాట్లాడొచ్చా?.. మీ భాష అక్షేపణీయం.. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏం నేర్చుకున్నారు అని.. భాష, పద్ధతి మార్చుకో అని ఈటల రాజేందర్ కు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.

## తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

మొదటి పేజీ తరువాయి

దాచారో సీఎం జవాబివ్వాలని డిమాండ్ చేశారు. స్టాక్ ఎక్స్చేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. లక్షా 75వేల ఎకరాలను తాకట్టు- పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్చేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీ-జీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు.

## హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

మొదటి పేజీ తరువాయి

వాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా రేవంత్ రెడ్డి స్టేట్ మెంట్ ఇస్తున్నాడని ఎంపీ ఈటల అన్నారు. ఇంటెలిజన్స్ వ్యవస్థ అయినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తుంటరు కదా.. అయినా సీఎం రేవంత్ ఎందుకు వినడం లేదని బీజేపీ ఎంపీ ఈటల ప్రశ్నించారు. ఎవరు చెప్పినా వినని వారిని నాయకుడు అనరు.. సైకో అంటారని విమర్శించారు. ఇక, ప్రజలు కంటి మీద కునుకు లేకుండా బాధపడుతూ.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వే వాళ్లను సైకో అంటారు.. కోర్టుల్లో అడ్వకేట్లు- వాదిస్తరు.. అంతిమ న్యాయనిర్ణేత జడ్జిది ఉంటది.. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది.. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది.. కానీ, అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటారు అని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.


## ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ దందా

మొదటి పేజీ తరువాయి

ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. ఉప్పల్ హెచ్‌సీఎల్ ప్రాంతంలో ఒక గోదాంలో నిందితులు గంజాయి నిల్వ చేశారని చెప్పారు. పక్కా సమాచారంతో గంజాయి సీజ్ చేశామని.. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని ఖురేషి తెలిపారు. 106 కేజీల గంజాయిని 56 ప్యాకెట్‌లలో నిందితులు ప్యాక్ చేశారన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.53 లక్షలు ఉంటుందని తెలిపారు. ఒక్కో ప్యాకెట్‌లో రెండు కేజీల గంజాయిని నింపారని చెప్పారు. ఈ కేసులో కట్ల వివేక్ రెడ్డి, మధు కిరణ్‌లను అరెస్టు చేశామని అన్నారు. వివేక్‌రెడ్డి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారని ఖురేషి చెప్పారు. ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారం మేరకు మల్కాన్‌గిరి ప్రాంతానికి చెందిన రాంబాబును ప్రధాన నిందితుడిగా గుర్తించామని తెలిపారు. రాంబాబు పరారీలో ఉన్నాడని.. అతని కోసం గాలిస్తున్నామని చెప్పారు. రాంబాబు మల్కానగిరి నుంచి నిందితులకు గంజాయి పంపుతారని తెలిపారు. కట్ల వివేక్‌రెడ్డి, మధు కిరణ్ ఈ గంజాయిని హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు చేరవేస్తారని చెప్పుకొచ్చారు. తాను పంపిన గంజాయి స్టాక్‌ను క్లియర్ చేసినందుకుగాను రాంబాబు ఇద్దరు నిందితులకు రూ.50 వేలు ఇస్తాడని ఖురేషి తెలిపారు. రాంబాబును ఇంకా అదుపులోకి తీసుకోలేదని.. ఆయనను విచారించిన తర్వాత కీలక సమాచారం వెలుగులోకి వస్తుందని ఖురేషి తెలిపారు.

# పాక్, టిబెట్‌లలో భూకంపం

- పదికిలోమీటర్ లోతులో ప్రకంపనలు
- ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడి



**న్యూఢిల్లీ :** పాకిస్థాన్, టిబెట్లలో భారీ భూకంపం సంభవించింది. పాక్‌లో రెక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.6 గా నమోదైంది. టిబెట్‌లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీఈ విషయాన్ని వెల్లడించింది. పాక్‌లో భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. దీని ప్రభావంతో మరోసారి భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని ఎన్‌సీఎస్ వెల్లడించింది. పాకిస్థాన్‌లో భూకంపం సంభవించిన విషయాన్ని ఎన్‌సీఎస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'సోమవారం మధ్యాహ్నం 1.26 గంటలకు పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో గుర్తించడం జరిగిందని పేర్కొంది. ప్రపంచంలోనే తరచుగా భూకంపాలు సంభవించే దేశాలలో పాకిస్థాన్ కూడా ఒకటి. ఈ దేశంలోని చాలా ప్రాంతాల్లో భూకంపాలు సంభవిస్తుంటాయి. చాలా శక్తివంతమైన భూకంపాలు సంభవించే అవకాశం ఉంటుంది. పాకిస్థాన్ బౌగోళికంగా యురేషియా, భారతీయ టెక్టోనిక్ ప్లేట్స్ మధ్య విస్తరించి ఉంది. యురేషియన్ ప్లేట్ దక్షిణ అంచున బలూచిస్తాన్, గిరిజన ప్రాంతాలు, ఖైబర్ ఫంఖ్తున్ఖ్వా, గిల్గిట్-బాల్టిస్థాన్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఇక దక్షిణాసియాలని భారత్ ప్లేట్ వాయువ్య అంచున సింధ్, పంజాబ్, పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఈ రెండు టెక్టోనిక్ ప్లేట్స్ ఢీకొనడం వల్ల తరచూ తీవ్రమైన భూకంపాలు సంభవిస్తున్నాయని ఎన్‌సీఎస్ అధికారులు వివరించారు. ఇకపోతే టిబెట్‌లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. సోమవారం తెల్లవారుజాము 2.41 గంటలకు ఈ భూకంపం సంభవించింది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం లేదని అక్కడి అధికారులు వెల్లడించారు. అర్ధరాత్రి 2.41 గంటల సమయంలో భూకంపం వచ్చినట్లు జాతీయ భూకంప పరిశోధనా కేంద్రం వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొంది. మూడు రోజుల కిందట కూడా టిబెట్‌లో భూకంపం వచ్చింది. అయితే, అది రిక్టర్ స్కేల్‌పై 3.7గా నమోదైంది. ఎన్‌సీఎస్ తెలిపిన వివరాల ప్రకారం.. భూకంపం 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని, దీనివల్ల భూకంపం తర్వాత ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. కాగా మే 8న భూకంపం వచ్చిందని, అది 3.7 తీవ్రతతో ఈ ప్రాంతాన్ని కుదిపేసిందని పేర్కొంది. ఇలాంటి భూకంపాలు భూమి ఉపరితలానికి దగ్గరగా ఎక్కువ శక్తిని విడుదల చేయడం వల్ల లోతైన భూకంపాల కంటే ప్రమాదకరమైనవని, ఇది బలమైన భూప్రకంపనలకు భవన నిర్మాణాలు కూలిపోయి.. ప్రాణ నష్టాన్ని కలిగిస్తుందని ఎన్‌సీఎస్ తెలిపింది. కాగా ఇటీ-వల కాలంలో భూకంపాలు ప్రజలకు తీవ్ర ఆందోళనలు కలిగిస్తున్నాయి. తరచూ ఏదో ఒక దేశంలో భూకంపం సంభవిస్తోంది. ఇటీవలే థాయిలాండ్‌లో సంభవించిన భూకంపం వల్ల తీవ్ర ఆస్తి, ప్రాణనష్టం కలిగింది. కొద్ది రోజుల క్రితమే భారత్, పాకిస్థాన్‌లలో భూమి స్వల్పంగా కంపించింది. అయితే ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగలేదు. తాజాగా టిబెట్‌లో భూకంపం సంభవించింది. అయితే ఇప్పటి వరకు ప్రాణ నష్టం జరగలేదని తెలియవచ్చింది.

## భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై :** భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాలతో దూసుకెళ్లింది. ఈ క్రమంలో సెన్సెక్స్ ఒక్క రోజులోనే 2975 పాయింట్లు- జంప్ చేసి 82,429.54 వద్ద ముగిసింది. ఇదే సమయంలో నిఫ్టీ 50 కూడా 872.9 పాయింట్లు పెరిగి 24,830.75 వద్ద స్థిరపడింది. ఈ భారీ లాభాలు దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ నేపథ్యంలో మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో మదుపర్లకు దాదాపు 16 లక్షల కోట్ల రూపాయల లాభాలు వచ్చాయి. ఈ అసాధారణ ర్యాలీకి ప్రధాన కారణం భారత్-పాకిస్తాన్ మధ్య సీజ్‌ఫైర్ ఒప్పందం కుదరడమేనని అవిస్తున్నారు. వారాంతంలో కుదిరిన ఈ ఒప్పందం తర్వాత, భౌగోళిక రాజకీయ ఒత్తిడి తగ్గడంతో ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఈ సానుకూల వాతావరణం మార్కెట్‌లో బుల్లిష్ సెంటిమెంట్‌ను పెంచేలా చేసింది. అదనంగా, అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒత్తిడి తగ్గడం,



భారత్-అమెరికా మధ్య సంభావ్య వాణిజ్య ఒప్పందాల గురించిన ఊహాగానాలు మార్కెట్‌ను మరింత ఉత్తేజపరిచాయి. ఈ రోజు లాభాల్లో ప్రధానంగా బ్యాంకింగ్, ఐటీ, ఎనర్జీ, ఆటోమొబైల్ సెక్టర్లు ప్రముఖంగా రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 6.2శాతం పెరిగి సెన్సెక్స్ ర్యాలీకి సపోర్ట్ చేసింది. దీంతోపాటు- ఐఉఎఈ బ్యాంక్, ఒఈఒఈఒ బ్యాంక్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్ వంటి హెవీవెయిట్ స్టాక్స్ 4 నుంచి 5 శాతం లాభాలను నమోదు చేశాయి. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 3.8 పెరిగి 55,200 స్థాయిని తాకింది, ఇది బ్యాంకింగ్ సెక్టార్‌లో బలమైన రికవరీని సూచిస్తుందని చెప్పవచ్చు. ఇదే సమయంలో పీఎస్‌యూ బ్యాంకులు కూడా రాణించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ వంటి స్టాక్స్ 5-7శాతం లాభాలతో మెరిశాయి. టూరిజం, హాస్పిటాలిటీ- స్టాక్స్ సీజ్‌ఫైర్ వార్తలతో 4-6 శాతంపెరిగాయి. ఈ ఒప్పందం ఉత్తర భారతదేశంలో పర్యాటక రంగాన్ని పునరుద్ధరిస్తుందని ఆశాభావం వ్యక్తమైంది. ఈ విషయం తెలిసిన విదేశీ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ఈ రోజు 3,500 కోట్ల రూపాయల నికర కొనుగోళ్లను నమోదు చేశారు. ఇదే సమయంలో డొమెస్టిక్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు (ఉఒఒలు) కూడా 2,800 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొన్నారు. ఇది మార్కెట్‌లో బలమైన డిమాండ్‌ను సూచిస్తుంది. కొన్ని కంపెనీలు తమ త్రైమాసిక ఫలితాలతో మార్కెట్‌ను ఆకర్షించాయి. బజాజ్ ఎలక్ట్రికల్స్ తమ నికర లాభం 59.05 కోట్ల రూపాయలకు చేరింది ఈ క్రమంలో రాబోయే త్రైమాసిక ఫలితాలు, ఇఒ వడ్డీ రేట్ల నిర్ణయాలు మార్కెట్ దిశను నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి.

## భారత్,పాక్ డిజిఎంఎల స్థాయి మీటింగ్

మొదటి పేజీ తరువాయి

జనరల్ రాజీవ్‌ఘాయ్, పాక్ నుంచి మేజర్ జనరల్ కాశిఫ్ అబ్దుల్లా సమావేశంలో పాల్గొన్నారు. కాగా, ఏప్రిల్ 22వతేదీన 26 మందిని పొట్టనబెట్టుకున్న పహల్గాం ఉగ్ర దాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద సంస్థల స్థావరాలపై దాడి చేసింది. భారత సైన్యం పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు జరిపింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేసింది. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ తర్వాత మే 8, 9, 10తేదీల్లో పాకిస్థాన్.. భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని డ్రోన్‌లు, క్షిపణి దాడులకు విఫలయత్నం చేయగా.. పాక్ కుట్రలను భారత సైన్యం తిప్పికొట్టింది. ఈ క్రమంలో తలెత్తిన ఉద్రిక్తతల మధ్య ఇరుదేశాలు పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ క్రమంలో డజన్ల కొద్దీ ప్రజలు మరణించారు.

## పాక్ మరోమారు కాల్పుల ఉల్లంఘన

మొదటి పేజీ తరువాయి

ఉండరాదని నిర్ణయించారు.అలాగే ఇరువైపుల నుంచి ఒక్క బుల్లెట్ కూడా పేలకూడదని చర్చల్లో ప్రస్తావించారు. ఇరువైపుల నుంచి కవ్వింపు చర్యలు ఉండకూడదని నిర్ణయం తీసుకున్నారు. సరిహ ద్దుల నుంచి బలగాలు తగ్గించాలని స్పష్టం చేసుకున్నారు. అలాగే బలగాల తగ్గింపునకు తగిన చర్యలు తీసుకోవాలని వారు నిర్ణ యించారు. ఈ డీజీఎంవో నిర్ణయాలు తీసుకున్న కొన్ని గంటలకే పాకిస్థాన్ తన తెంపరితనాన్ని కాల్పుల విరమణ ఉల్లఘించడం ద్వారా చాటుకొంది.

## మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

మొదటి పేజీ తరువాయి

లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైందని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయాలను మన సైన్యం ఆదివారం వెల్లడించింది. పాక్ విమానాలను నేల కూల్చామని ఎయిర్ మార్షల్ ఎ.కె.భారతి తెలిపారు. అయితే, ఆ సంఖ్య ఎంత అన్నది ఆయన చెప్పలేదు. మన సరిహద్దు లోపలికి పాక్ యుద్ధవిమానాలను రాకుండా నిరోధించాం. కాబట్టి వాటి శకలాలు మా దగ్గర లేవు. కాకపోతే కచ్చితంగా కొన్ని విమానాలను కూల్చామని తెలిపారు.

## కగార్ ఆగడంతో మావోల దుశ్చర్య

మొదటి పేజీ తరువాయి

ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ఉసూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట కేంద్రంగా గత నెల 22 నుంచి 17 రోజుల పాటు- మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భారీ ఆపరేషన్ జరిగిన సంగతి తెలిసిందే. ఇక్కడి అటవీ ప్రాంతంలో మే 7న జరిగిన ఎదురుకాల్పుల్లో మృతిచెందిన 20 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న భద్రత బలగాలు.. వాటిని బీజాపూర్ జిల్లా కేంద్రానికి తరలించారు. మృతదేహాలకు పోస్టుమార్టం ప్రక్రియ ముగిసినట్లు-గా పోలీసులు సోమవారం వెల్లడించారు. 11 మృతదేహాలను కుటు-ంబ సభ్యులకు అప్పగించినట్లు- తెలిపారు.

## జూన్ నెలాఖరుకు ఎంసెట్ కౌన్సిలింగ్

మొదటి పేజీ తరువాయి

చెబుతు న్నాయి. జూన్ 2న జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు వెల్లడవుతాయి. ఆ వెంటనే ఐఐటీ-లతోపాటు- ఎన్ఐటీ-లు, ట్రిపుల్‌ఐటీ-ల్లో సీట్ల భర్తీకి జోసా కౌన్సెలింగ్ మొదలవుతుంది. కనీసం నాలుగు విడతల జోసా కౌన్సెలింగ్ ముగిసిన తర్వాతే ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించాల్సి ఉంటు-ంది. లేనిపక్షంలో ఇక్కడ చేరిన వారందరూ మళ్లీ జోసా కౌన్సెలింగ్‌లోకి వెళ్లిపోతారు. ఈక్రమంలో జూన్ నెలాఖరులో లేదా జులై మొదటి వారంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించి... ఆగస్టు మొదటి వారంలో ఇంజినీరింగ్ తరగతులను ప్రారంభించనున్నారు.

## విజయ సింధూరం!

మొదటి పేజీ తరువాయి

బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు- మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు. జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధంలో ఏయే ఆయుధాలు ఉయోగించామో వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. ఇదోక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిందని చెప్పారు. తమ పోరాటం తీవ్రవాదుల మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంపై మాత్రమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కొందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి క్షిపణులకు సంబంధించిన కూల్చివేసిన శకలాలను తాము దేశ ప్రజలకు చూపిస్తున్నాన్నారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిందని మండిపడ్డారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు. మన ఎయిర్ డిఫెన్స్ బలమైన గోడలా నిలిచిందని చెప్పారు. బహుళ ఆయుధ వ్యవస్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. అలాగే వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైతం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.

## నేల పాకించాం!

మొదటి పేజీ తరువాయి

ఎంతగానో కలచి వేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నా రని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టు లను సమూలంగా సర్వనాశనం చేశా యని అన్నారు. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం,సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూపిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సింధూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుఒకనే మిసైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించంది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజానన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబళిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు. ఇకపోతే భవిష్యత్‌లో పాక్‌తో టెర్రిరిజం, పివోకేలపైపే చర్చలు సాగుతాయన్నారు. అలాగే రక్తం, నీళ్లు ఒకేచోట్ ప్రవహించవన్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలసి సాగలేవన్నారు. భారత ప్రజల రక్షణ విషయంలో రాజీలేదన్నారు. ఈరోజు బుద్ధ పూర్ణిమ అంటూ..శాంతితో పాటు శక్తి కూడా కలసి ఉంటుందన్నారు. ఈ యుగం ఉగ్రవాదానికి చోటు లేదన్నారు. అలాగే యుద్ధాలకు కూడా వర్తించదన్నారు. శాంతిని భారత్ ఎప్పుడూ కోరుకుంటుందని, అలాగని చేతులు ముడుచుకుని కూర్చోదన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి, శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు- ప్రధాని మోదీ ప్రకటించారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం వీరత్వాన్ని చాటుకుందన్నారు. మన మహిళల సిందూరాన్ని దూరం చేస్తే.. ఏమవుతుందో చూపించామని చెప్పారు. ఉగ్రవాదులపై దాడులకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గుర్తు చేశారు. సైన్యం చేసిన దాడికి పాకిస్థాన్ సైతం నివ్వెరపోయిందన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
# నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం 13 -5 -2025




## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పటిష్టమైన నాయకత్వాన్ని ప్రోత్సహించాలి

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



సోమవారం గీసుగొండ మండలం కొనాయమాకుల లోని పిఎస్ఆర్ గార్డెన్స్ లో గీసుగొండ, సంగెం మండలాల మరియు 15,16,17 డివిజన్ ల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,పిసిసి పరిశీలకులు గా ఎమ్మెల్సీ ఎండి అమిర్ అలీ ఖాన్ , పిసిసి అబ్జర్వర్ శ్రీ రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ కి బల్లమైన మండలం గీసుగోండ అని, ఒకప్పుడు బలహీనంగా ఉన్న సంగెం మండలం బలమైన మండలంగా ఎదిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలు ఎన్నికలు పండుగ వాతావరణం లో జరుపుకోవాలని, పార్టీకి అంకితమై పూర్తిస్థాయిలో పనిచేసే ఉత్సాహవంతులైన వారు ముందుకు రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని, బాధ్యత గా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, డివిజన్ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

## వరంగల్ రైల్వేస్టేషన్ ఆవరణలో జలదాన కేంద్రం ప్రారంభం




**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

జలదానం వన్నాల అరవింద్ కుమార్ సమైక్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన జలదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి జలదాన శిబిరాన్ని ప్రారంభించారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రజల యొక్క దాహాన్ని తీర్చడం కోసం డాక్టర్. వన్నాల వెంకటరమణ జల దాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, ప్రజలకు చల్లని తాగునీరు అందించి. వందమందికి చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరిగింది. వాక్ సమైక్య ఫౌండేషన్ గత 18 సంవత్సరాలుగా జిల్లాలో పాలు సేవ కార్యక్రమలు నిర్వహిస్తూ, ప్రజల మన్నలను పొందుతూ సమాజ సేవలో ముందుకు సాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయల్, మైదం సుదర్శన్, వెనిశెట్టి రోహిత్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలసిన నూతన ఏసీపీలు





**వరంగల్ క్రైమ్ నీలగిరి వార్త.**

కాజీపేట, నర్సంపేట డివిజన్ల నూతన ఏసీపీ లుగా బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్ రెడ్డి రవీందర్ రెడ్డి సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. నీతి, నిజాయితీలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవాలందిస్తూ, పోలీస్ శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకరావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన సిపిలకు సూచించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ గోవిందరాజుల స్వామి గిరి ప్రదక్షణ



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

సోమవారం వైశాఖ శుద్ధ పూర్ణిమ సందర్భంగా గోవిందాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమం అంగ రంగ వైభవంగా, ఆలయ కమిటీ చైర్మన్ మడిపల్లి సంజీవరావు గారి ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేట్ చింతకుల అనిల్, సునీల్, జారతి రమేష్, జారతి శ్రీనివాస్, శ్రీనివాస్, రంజిత్ కుమార్, సాయి, తోట పూర్ణ చందర్, అనువంశిక అర్చక స్వాములు, 500 వందల మంది భక్తులతో, మహిళ మణుల మంగళ హారతుల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం ప్రతి పూర్ణిమ రోజున జరుగుతుంది. ఈ గిరి ప్రదక్షిణ చేసిన వారికి, ఆయురారోగ్యాలు, అఖండ సంపద, వివాహం, సంతాన భాగ్యము కలుగుతుంది.

# మృత్యు కేంద్రాలుగా ప్రైవేటు దావాఖానాలు

**వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలు బేఖాతరు.**

**సంపాదన ధ్యేయంగా ప్రైవేటు దవాఖానాలు.**

**సంఘటన జరుగుతే తప్ప కనపడని వైద్య ఆరోగ్యశాఖ.**

**కడుపు నొప్పి అని వస్తే కాటికి పంపారు**








**హనుమకొండ నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ నగరం హన్మకొండలోని బంధన్ హాస్పిటల్ రోగుల మృత్యు ఒడిగా మారిందని బాధితులు ఆరోపిస్తున్నారు. సోమవారం వరంగల్ నగరం లోని రంగసాయిపేట కు చెందిన పే డం మహేందర్ ను కడుపు నొప్పితో బాధపడుతుంటే హనుమకొండ బంధం హాస్పిటల్ లో చేర్పించారు. చికిత్స నిర్వహిస్తున్న చేస్తున్న తరుణంలో బాధితుడు మరణించాడు. అర్హత, అనుభవం లేని వైద్యుల ట్రీట్‌మెంట్ చేయడం వల్లే నిండు ప్రాణం కోల్పోయామని బాధితులు వెల్లడిస్తున్నారు. ప్రమాదం నుంచి మనుషులను కాపాడి పునర్జన్మిచ్చే దేవుళ్లుగా వైద్యులను ఆరాధిస్తామని.. కానీ, సదరు ప్రైవేటు ఆస్పత్రి డాక్టర్ల తీరుతో వైద్య వ్యవస్థకు అపఖ్యాతి ఏర్పడుతోంది. గతంలో అపెండిక్స్ ఆపరేషన్‌లో సర్జరీ, పోస్ట్ ఆఫ్ కేర్‌లో నిర్లక్ష్యం వహించి.. ఓ జర్నలిస్టును జీవితపు చరమాంకం వరకు తీసుకెళ్లారు. నెలల పాటు సదరు పాత్రికేయుడు మంచానికి పరిమితమై ఇప్పటికీ 'బంధన్' వైద్యుల నిర్లక్ష్యం వల్ల అనారోగ్యంతో నెట్టుకొస్తున్నాడు. సదరుహాస్పిటల్‌పై ఉన్నతాధికారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. తాజా బంధన్ ఆస్పత్రిలో ఓ వ్యక్తి ప్రాణం కోల్పోవడంతో నగరంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

**అనుభవం లేకున్నా వైద్యం.**

బీఏఎంఎస్, ఫామ్ డీ డాక్టర్లు వైద్యం చేయడం వల్లే తమ తండ్రి మహేందర్‌రావు మృతి చెందినట్టు మృతుడి కూతురులు ఆరోపించారు. సోమవారం హాస్పిటల్ ఎదుట తమకు న్యాయం చేయాలని ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

మృతుడి కుటుంబీకుల వివరాల ప్రకారం.. వరంగల్ నగరంలోని రంగశాయిపేట ప్రాంతానికి చెందిన మహేందర్‌రావు అనే వ్యక్తి ఆదివారం కడుపు నొప్పితో.. హన్మకొండలోని బంధన్ ఆసుపత్రికి తీసుకు వెళ్ళారు. అక్కడ పలు రకాల పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. సోమవారం ఉదయం మహేందర్‌రావు మృతి చెందారని ఆస్పత్రి వారు తెలపడంతో కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. నిపుణులు లేకున్నా హంగు ఆర్భాటాలతో ట్రీట్‌మెంట్.

తన తండ్రికి బంధన్ హాస్పిటల్‌లో బీఏఎంఎస్, ఫామ్ డీ డాక్టర్లు వైద్యం చేయడం వల్లే తన తండ్రి మృత్యు ఒడిలోకి వెళ్లాడని ఆరోపించారు. నిపుణులైన అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా ట్రీట్‌మెంట్ ఎలా చేశారని ప్రశ్నించగా, కేసు కాంప్లికేట్ అయిందని అయినా వైద్యం సరిగ్గానే చేశామని వైద్యులు పేర్కొన్నారని వెల్లడించారు. తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి బంధన్ హాస్పిటల్ యాజమాన్యం మృతుడి కుటుంబ సభ్యులు పెద్ద దిక్కు కోల్పోయి ఉన్న ముగ్గురు కూతురులతో చర్చలు చేసినట్టు తెలుస్తోంది. ఇందుకు పలువురు మధ్యవర్తిత్వం చేసి మృతుడి కుటుంబ సభ్యులకు తూతూ మంత్రంగా నష్టపరిహారం చెల్లించినట్టు సమాచారం.

**గతంలో 'బంధన్'పై ఫిర్యాదులు**

గతంలో బంధన్ హాస్పిటల్‌లో వైద్యం వికటించిన వారు వైద్యాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. ఆఫీసర్లు గత కంప్లయింట్స్ ఆధారంగా చర్యలు తీసుకొని ఉండుంటే మరో ప్రాణం పోయేది కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు తమ విధులు నిర్వర్తించాలని కోరుతున్నారు. కాసులకు కక్కుర్తిపడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడుతున్న బంధన్ హాస్పిటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తమది ప్రజా ప్రభుత్వం అని పేర్కొంటున్న ప్రస్తుత కాంగ్రెస్ సర్కారులో ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ.. రూ. వేలు, లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ.. రోగుల ప్రాణాలను మాత్రం గాలిలో దీపంలానే చూస్తూ.. కనీసంగా స్పందించని 'బంధన్' ఆస్పత్రిపైన చర్యలు తీసుకోవాలని బాధితులు, నగరవాసులు రిక్వెస్టు చేస్తున్నారు. 'బంధన్' వెనక ఎవరి అండదండలున్నా పట్టించుకోకుండా సర్కారు మానవతాకోణంలో స్పందించాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హాస్పిటల్‌పై తగు చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

**విచారణ చేపట్టిన జిల్లా వైద్యాధికారులు.**

బంధన్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ తండ్రి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ధర్నా చేయడంతో విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా వైద్యాధికారి బృందం హాస్పిటల్ కి వెళ్లి విచారణ చేపట్టింది.

## "ఫార్మసీ ఆఫీసర్స్ రిజల్ట్స్" ప్రకటించినందుకు ముఖ్యమంత్రికి ,హెల్త్ మినిస్టర్‌కి ,యంహెచ్‌యస్‌ఆర్‌బి చైర్మన్ యస్.గోపికాంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ తేది 7.5.2025 రోజున హైదరాబాద్ లో చైర్మన్ తో జరిపిన చర్చలు సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఈరోజు రిజల్ట్స్ ప్రకటించడం హర్షించ తగ్గ విషయము అని, ముఖ్యమంత్రి కి, హెల్త్ మినిస్టర్ కి, చైర్మన్‌కి సెంట్రల్ కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాము. నవంబర్ 30న రాత పరీక్ష వ్రాసి గత 6 నెలలుగా ఎదురు చూస్తున్న క్రమం లో ప్రిన్సిపల్ సెక్రటరీ ని, చైర్మన్ గారిని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ పక్షాన కలిసి తొందరగా రిజల్ట్స్ ప్రకటించాలని చెప్పగా 12 వ తేదీన తప్పకుండా రిజల్ట్స్ ప్రకటిస్తా మని మాట ఇచ్చి నిలబెట్టుకున్న ముఖ్య మంత్రికి, హెల్త్ మినిస్టర్‌కు, చైర్మన్‌కు సెంట్రల్ కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియ జేయు చున్నాము. ఈ సమావేశం లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంద కట్ల శరత్ బాబు, అడ్వాజర్ అహ్మద్ ఉల్లా ఖాన్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు వి. సుధాకర్ రెడ్డి, వరంగల్ జిల్లా సెక్రటరీ యం అవినాష్, రాష్ట్ర కమిటీ నాయకులు జహీర్, విజయ్ కుమార్, రాజు, సంపత్ పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య రంగంలో నర్సింగ్ ఆఫీసర్స్ సేవలు చాలా కీలకం



**యం జీ యం సూపరింటెండెంట్ డా. కిషోర్.**

**ఐ యన్ టీ యూ సీ 3194 ఉమ్మడి వరంగల్ చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్**

**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

సోమవారం ప్రపంచ నర్సింగ్ డే సందర్భంగా ఐ. యన్. టీ. యూ. సీ 3194 యూనియన్ యం జీ యం బ్రాంచ్ కమిటీ జనరల్ సెక్రటరీ ప్రీతి సజనీ, వర్కింగ్ ప్రెసిడెంట్ యం. డి సల్మా, కోశాధికారి యస్. రాజ్య లక్ష్మి, అసోసియేట్ ప్రెసిడెంట్ కార్తీక్‌ల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గాయం జియం సూపరింటెండెంట్ డా. కిషోర్, ఆర్ యం ఓ లు డా. శశి కుమార్, డా. వాసం శ్రీనివాస్, ఐ. యన్. టీ. యూ. సీ 3194 స్టేట్ వైస్ ప్రెసిడెంట్ %ఉ%ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్ గారలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, పూల మాల వేసి, కేక్ కట్ చేసి మాట్లాడుచూ మే, 12 నైటింగేల్ జయంతి రోజునే "ప్రపంచ నర్సుల దినోత్సవం" జరుపుకుంటున్నారని, ఫ్లోరెన్స్ నైటింగేల్ బ్రిటిష్ నర్స్, సామాజిక సంస్కర్త మరియు గణిత శాస్త్రజ్ఞురాలు ఆమెను ఆధునిక నర్సింగ్ వ్యవస్థ స్థాపకురాలిగా భావిస్తారు. యుద్ధ సమయంలో 1853 -56 ఆమె గాయపడిన సైనికుల సంరక్షణ కోసం పనిచేసిందని ఆమె తీసుకొచ్చిన శుభ్రత ఆరోగ్య సంరక్షణ మార్గదర్శకాలు వలన మరణాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ల్యాంప్ పట్టిన మహిళ అనే బిరుదు కూడా ఆమెకు వచ్చిందని కొనియాడారు. ఎంజియం ఆస్పత్రిలో పని చేస్తున్న నర్సింగ్ ఆఫీసర్స్ మరియు ఇతర అన్ని క్యాడర్ ల ఉద్యోగుల సమస్యలన్నింటినీ పబ్లిక్ హెల్త్ మరియు మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ. యన్. టీ. యూ. సీ 3194 యూనియన్ ఆధ్వర్యంలో హెల్త్ మినిస్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో చీఫ్ నర్సింగ్ సూపరింటెండెంట్ కే. దయా శీలను శాలువా కప్పి పూల భోకే ఇచ్చి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ తిరుమల దేవి నలిని, దీప్తి, పద్మలత,నాగలక్ష్మి, సునీత, సుధావాణి,నిర్మల మేరి, ఐ ఎన్ టి సి జిల్లా జనరల్ సెక్రెటరీ వీరేందర్, వరంగల్ జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ ప్రెసిడెంట్ నార్ల వేణు, జూనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ శివ పార్వతి,సుజీవన్, సందీప్, అనిల్, పద్మ వందన,గీత,ప్రమీల, మంజుల తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సాయి మందిరానికి లక్ష విరాళం

**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**



జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరానికి సోమవారం నాడు లక్ష రూపాయలు విరాళంగా అందినది. ఉదయం బాబా వారికి మేలుకొలుపు హారతి అనంతరం దాత బోడపాటి వల్లభ రావు తన కుమార్తెతో కలిసి ఒక లక్ష రూపాయలను తన సోదరుడు కీర్తిశేషులు బోడపాటి అప్పా కృష్ణ వెం కటేశ్వర్ పేరున శాశ్వత అన్నదానానికి విరాళం సొమ్మును ఆలయ ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు లకు అందించారు. దాత ఇచ్చిన సొమ్మును ఫిక్స్ డిపాజిట్ లో వేసి దానిపై వచ్చు వడ్డీతో వారు కోరిన విధముగా సం వత్సరంలో ఒక్కరోజు అన్నదానం నిర్వ హిస్తామని ప్రధాన కార్యదర్శి తెలిపారు. అనంతరం దాతను శాలువాతో సత్కరించి బాబా వారి చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో అర్చ కులు ఆకెళ్ళ శ్రీరామ్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ది వరంగల్ బులియన్ జ్యూవెల్లరీ, డైమండ్ కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా ఐదోసారి గుండు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక**



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

ది వరంగల్ బులియన్ జ్యూవెల్లరీ, డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 66వ వార్షికోత్సవము మహాసభ, బులియన్ అసోసియేషన్ ట్రస్ట్ బోర్డు, సువర్ణ పరస్పర పరపతి సంఘం మహాసభ 37వ వార్షికోత్సవము , ఎన్నికలు వరంగల్ హంటర్ రోడ్ లోని గోల్డెన్ గార్డెన్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా గుండు శ్రీనివాస్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోగా మిగతా కమిటీ కి ఎన్నికలు హోరాహోరిగా జరిగాయి. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా వంగరి రవి, ప్రధాన కార్యదర్శి గా ముంద్రా తి రాజేష్, కోశాధికారి గా నార్ల సతీష్ జాయింట్ సెక్రటరీ గా రుద్రోజు సుగ్రీవచారి ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని సభ్యులందరూ కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఐదు సార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు గుండు శ్రీనివాస్ మాట్లాడుతూ 1973 లో సంఘం స్థాపించబడిందని 76 సం వత్సరాలకు పైగా ఈ అసోసియేషన్ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో 385 మంది సభ్యులున్నారని, సీనియర్ల సహకారంతో ఎన్నికలు జరుపుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో గుండు ప్రభాకర్, నాగరాజు,కోదాటి శ్యామ్, సీనియర్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకంలో సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి: బీఎస్పీ నాయకులు బొట్ట శివన్న



గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మే 12: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోరు నిబంధన ఖం డిస్తున్నామనిబహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొట్ట శివన్న అన్నారు. సోమవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో అయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం యువత విషయంలో తలమాశిన పనులు చేయబట్టి ..ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని గుర్తు చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం యువ వికాసం కింద సిబిల్ స్కోర్ ఆధారంగా ఎంపిక చేసే విధానాన్ని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఎంబీసీల లలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 6000 కోట్ల రూపాయలు ఐదు లక్షల యువతకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని దరఖాస్తులు స్వీకరించినది.. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రంలో ఉన్న నిరుపేద యువత 16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్న తర్వాత ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిబిల్ స్కోర్ ఉంటేనే పథకాన్ని వర్తింప చేస్తాము అనడం నిరుపేద యువతులు నోట్లో మట్టి కొట్టడం అవుతుందని పేర్కొన్నారు... దరఖాస్తు చేసు కున్న ప్రతి లబ్ధిదారునికి ఏ నిబంధన లేకుండా పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ మోసం చేసినట్టు యువతను ఈ ప్రభుత్వం కూడా మోసం చేస్తే యు వత ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం జరగాలంటే బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలని ఆయన కోరారు.

## జగన్నాధపురంగ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బి.ఆర్.ఎస్. నాయకులు

**ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్న వివిధ పార్టీల కార్యకర్తలు**

**మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 12

మునగాల:మండలపరిధిలోని జగన్నదపురం,గ్రామానికి చెందిన , పలువురు,బి.ఆర్.యస్, కి చెందినవారు మునగాల మండల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి సమక్షంలో, కాంగ్రెస్ పార్టీలో చేరారు, చేరిన వారిలో, యస్. కె రంజాన్, కోడి సింహాద్రి, వెంపటి ఉపేందర్, సీపీఎం, పార్టీకి చెందిన వెంపటి రాములు, వెంపటి యల్లయ్య ఉన్నారు. కొప్పుల జైపాల్ రెడ్డి,మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న, అనేక రకాల సంక్షేమపథకాలకు, ఆకర్షితులై పార్టీలో చేరికలు జరుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందుతాయని, ప్రతిపక్షాలు, నోటికోచిన్నట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కోదాడ వ్యవసాయమార్కెట్ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు,సీనియర్ నాయకులు నలమాధ మల్సూర్, గ్రామశాఖఅధ్యక్షులు,కొమ్ము ఈధారావు, యల్లవుల మల్లయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కానిస్టేబుల్ రాంబాబు కుటుంబానికి ఆర్థిక చేయూత

**చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 12

మునగాల: కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్న కానిస్టేబుల్ రాంబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినది.దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా కానిస్టేబుల్ రాంబాబు కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ ఐపిఎస్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో రాంబాబు కుటుంబ సభ్యులకు అందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. రాంబాబు కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని ఎస్పి తెలిపినారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారు అని అభినందించారు, పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తున్నారుఅన్నారు. ఈ కార్యక్రమం నందు ఏ.ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, కుటుంబ సభ్యులు కిరణ్,సంఘంసభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో నర్సుల దినోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. దేవరకొండ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్ ఆధ్వర్యంలో నర్సుల దినోత్సవం నిర్వహించి నర్సులను శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తిలో నర్సుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి పేషంటును నర్సులు ప్రేమగా ఆదరించి డాక్టర్లతో కలిసి వైద్యాన్ని అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ రంజిత్ కుమార్ సీనియర్ హెడ్ నర్సులు, నర్సులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి కార్యాలయంలో జవాన్ మురళి నాయక్ సంతాపం సభ

- మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్
- అమరులైన జవాన్లను ప్రభుత్వం సముచితంగా న్యాయం చేస్తుంది
- ఫ్యాషన్ కోసం దేశ సేవలో చేరిన మురళి నాయక్
- గొప్ప సైనికుని కోల్పోయాం





దేవరకొండ నీలగిరి వార్త

భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం లో తెలుగు జవాన్ మూడవత్ మురళి నాయక్ వీరమరణం పొందిన ఆయన త్యాగం మరువ లేనిదని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ అన్నారు. దేవర కొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో సోమవారం ముడావత్ మురళి నాయక్ సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సభ నిర్వహణ శ్రీనివాస్ నిర్వహించగా మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. జోహార్ మురళి నాయక్ అంటూ నినాదిస్తూ ఆయన సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ మాట్లాడుతూ దేశ సేవలో అమరుడైన మురళి నాయక్ సమాజం ఎప్పటికీ మర్చిపో లేదని అన్నారు. భారత్ సైన్యంలో పనిచేయా లని ఫ్యాషన్తో సైన్యంలో చేరిన మురళి నాయక్ శత్రువులను తుదముట్టించి తిరుగు ప్రయాణంలో పాకిస్తాన్ ముష్కరుల దాడిలో మృతి చెందారని తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయకులు భారత ప్రభుత్వం సముచితమైనటువంటి గౌరవం ఆయన తెలిపారు . వీరమరణం పొందిన మురళి నాయక్ మృతికి సంతాపం ప్రకటిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియ జేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ ఆఫీసర్స్, క్లాస్ త్రీ ఆఫీసర్స్ అధ్యక్షులు నరేందర్ కార్యదర్శి శేఖర్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ఆల్ ఇండియా లీడర్స్ గాజుల రాజేష్, జోనల్ లీడర్ బుడిగ వెంకటయ్య ముదిరాజ్, డివిజన్ నాయకులు బ్రాంచ్ నాయకులు ఏజెంట్లు, క్లియ ఏజెంట్లు మరి యు పాలసీదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి దేవాలయంలో సప్తమ వార్షికోత్సవం

**విశేషంగా హాజరైన భక్తులు**

**భక్తులచే గీతా పారాయణం**

**దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే బాలు నాయక్**

**ఎమ్మెల్యేను సన్మానించిన ఆలయ కమిటీ**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం సప్తమ వార్షికోత్సవ మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం తెల్లవారు జామున స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి గణపతి పూజ పూర్ణ పుణ్యవచనం భవాని మృత్యుంజయ స్వామి రుద్రాభిషేకం శ్రీ మగ్వద్గీత పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా విశేషంగా హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు అన్నప్రసాదాన్ని అందిం చారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. గీతా సత్సంగ సమితి అధ్యక్షులు నీలపాండరాయ ఆధ్వర్యంలో గీతాపారాయణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులతో పాటు కార్యవర్గ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## నర్సింగ్ ఒక వృత్తి కాదు - అది సేవా మానవత్వానికి నిలువెత్తు రూపం

**మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా నర్సులకు ఘనంగా సన్మానించి, నర్సింగ్ ఒక వృత్తి కాదు - అది సేవా మానవత్వానికి నిలువెత్తు రూపం అని మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుకుల సత్యనారాయణ అన్నారు. ప్రతి సంవత్సరం మే 12న జరుపుకునే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా, ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవా తత్త్వాలను స్మరించుకుంటూ, ఎల్లారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ %-% "నర్సింగ్ ఒక వృత్తి కాదు - అది సేవా మానవత్వానికి నిలువెత్తు రూపం. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్రేరణతో నర్సులు ప్రపంచ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు" అని అన్నారు.

ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కోవిడ్ వంటి సంక్షోభకాలంలో రోగులకు అహర్నిశలు సేవలందించిన ఆసుపత్రి నర్సులకు ఘనంగా సన్మానం నిర్వహించారు.సభా కార్యక్రమంలో నర్సులకు శాలువా కప్పి, స్మృతిచ్ఛాయ పత్రాలు అందించారు. అనంతరం కోవ్వొత్తులు వెలిగించి ఫ్లోరెన్స్ నైటింగేల్ను స్మరించుకున్నారు. నర్సుల సేవలను గౌరవిస్తూ ప్రత్యేకంగా కేక్ కట్ చేసి వారందరితో కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు."ఈ సందర్భంగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ చరవాణిలో మాట్లాడుతూ ముందుగా నర్సులకు అందరికీ అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, "ఆరోగ్య రక్షణలో ముందుండే నర్సుల సేవలకు ప్రభుత్వం తరపున మరింత గుర్తింపు, ప్రోత్సాహం అందించేలా చేస్తామన్నారు."

ఈ సందర్భంగా పలువురు నర్సులు తమ అనుభవాలను పంచుకున్నారు. రోగుల పట్ల తమ మమకారభావన, బాధ్యతలను వివరించారు. ప్రజలు నర్సుల సేవను గౌరవించాలి, ఆదరించాలి అనే సందేశంతో ఈ కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్, ఎండి ఫ్యూమిగేషన్ వెంకట భద్రయ్య, %×జుజ% కౌన్సిలర్ గోపాల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వెల్లుట్ల గ్రామ మాజీ సర్పంచ్ గంట సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షులు కిరణ్ తేజ, వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిజ్జన మహేందర్, ఉపాధ్యక్షులు మక్కల మహేష్, ముజీబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారెడ్డి, నాగం శంకరయ్య, నీల రవి మరియు ఆసపత్ర సిబ్బంది, నర్సులు అందరూ కలిసి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన సుమారు 100 మంది రుద్రవరం గ్రామస్తులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బిఆర్ఎస్ భాజపా కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిన నేతలు వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ బీఎస్పీ నాయకులు గ్రామస్తులు సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు తాడెం శ్రీనివాస్ నాయకులు గాలిపెల్లి స్వామి ఉరడి రామ్ రెడ్డి ఆధ్వ ర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలోచేరారు. అలాగే ఇటీవల టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నేడు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమ క్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ కం డువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం హర్షనీయం అన్నారు. పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ రానున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కత్తి కనకయ్య, గుర్రం విద్యాసాగర్ అర్బన్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ పరిరక్షణ కమిటీ అధ్యక్షులుగా ప్రతాప రామకృష్ణ నియామకం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న ఆలయం పై వస్తున్న వదంతులపై క్లారిటీ ఇవ్వండి స్వామివారికి పూజలతో పాటు అభివృద్ధి కూడా జరగాలి

వేములవాడ రాజన్న ఆలయ పరిరక్షణ కమిటీ ఏర్పాటులో అఖిలపక్ష నేతల వ్యాఖ్యలు రాజన్న ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షులుగా ప్రతాప రామకృష్ణ ప్రధాన కార్యదర్శిగా రామతీర్థపు రాజుని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకొని కార్యచరణ రూపొందించి ఈరోజు పోస్టర్ ఆవిష్కరణ కూడా చేయడం జరిగింది ఇందులో భాగంగా మే 14 బుధవారం రోజున వేములవాడ పట్టణ సంపూర్ణ బందుకు పిలుపునివ్వడం జరిగింది అని తెలిపారు ఇక్కడ అఖిలపక్ష నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా నల్ల బెల్లం పట్టివేత

**ఇద్దరు అరెస్టు నల్ల బెల్లం నాటు సారా పట్టివేత**



దేవరకొండ నీలగిరి వార్త

డిప్యూటీ ఎక్సైజ్ ఆఫీసర్ నల్గొండ ఆదేశాల మేరకు దేవరకొండ హెచ్ ఎస్ ఓ బృందం నేరేడుగొమ్ము మండలం పరిధిలోని పోతేపల్లి నుండి నేరేడుగోమ్ము రోడ్డుపై సోమవారం దాడులు నిర్వహించి నల్ల బెల్లం పట్టివేసినట్లు ఎక్సైజ్ హెచ్ ఎస్ ఓ శ్రీనివాస్ నాయక్ తెలి పారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులు అయిన కేతావత్ రుద్య, కేతవత్ శ్రీనును, అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. 1500 కిలోల నల్ల బెల్లం 120 కిలోల పట్టిక ఐదు లీటర్ల నాటుసారా ఒక కీప్యాడ్ మొబైల్ ఫోన్ తో పాటు టీఎస్ 07 యుజి 63 53 నెంబర్ కలిగిన మహేంద్ర బొలెరో వాహనాన్ని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## చందుర్తిలో ఘనంగా గౌతమ బుద్ధుని జయంతి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జనతా గ్యారేజ్" ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని గౌతమ బుద్ధుని విగ్రహం వద్ద చందుర్తి "జనతా గ్యారేజ్" ఆధ్వర్యంలో సోమ వారం గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య మాజీ సర్పంచ్ గొట్టే ప్రభాకర్ మాజీ ఎంపీటీసీ పులి రేణుక సత్యం గౌడ్ విగ్రహ దాత మోతే బాబు ఎన్అర్ఐ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు గౌతమ బుద్ధుని విగ్రహానికి గ్రామపుర ప్రము ఖులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి చక్కటి జీవన విధానాన్ని అందించిన గౌతమ బుద్ధుడు గొప్ప దర్శనీయకుడని కొని యా డారు గౌతమ బుద్ధుని బోధనలు ప్రపం చం మొత్తానికి ఆదర్శనీయమని అన్నారు అనం తరం విగ్రహ దాత మోతే బాబు ను శాలువా తో సన్మానించారు .జనతా గ్యారేజ్ యజ మాని మహమ్మద్ అజ్జు కత్తి తిరుపతి గౌడ్ గుగ్గిళ్ళ గంగాధర్ గౌడ్ పిట్టల బాబు ఓర గంటి విజయ్ మహమ్మద్ జాకీర్ దీవకొండ ప్రవీణ్ రావు అమృత తుల్య మధు నక్క యాకూబ్ మేడిశెట్టి మధు పాల్గొన్నారు.

## బుద్ధపురిమ శుభాకాంక్షలు తెలియజేసిన యువ నాయకులు ఆశ మొల్ల సాయి బాబా



నీలగిరి ఎల్లారెడ్డి:- కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో బుద్ధ పూర్ణిమను పుర స్కరించుకొని ఎ ల్లారెడ్డి మండల యూ త్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి బాబా ఆశమొల్ల. ప్రపంచానికి శాంతిని , ప్రశాంతమైన జీవన విధానాన్ని అలవర్చిన గొప్ప దైవం బుద్ధుడు అని తెలియజేయడం జరిగింది.

## తన సొంత ఖర్చుతో బోరు వేయించిన మాజీ సర్పంచ్..!!



ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్


నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :మే 12: పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పొట్యాల గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి గుడికి ఒక బోరు కావాలని ముదిరాజులు పొట్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎదులాపురం నీరజ వెంకటేష్ని అడగగా వారు సానుకూలంగా స్పందించిరామగుండంఎమ్మెల్యేరాజ్ ఠాకూర్, మాజీ జెడ్పిటిసి అయోధ్య సింగ్ వారి దృష్టికి తీసుకెళ్లి, వారి ఆదేశానుసారం తన సొంత ఖర్చులతో సుమారు 40 వేయిలు వెచ్చించి సోమవారం బోరు వేయించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్ హాజరై ముదిరాజు కులస్తులతో కలిసి కొబ్బరి కాయ కొట్టి బోరు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జనహృదయ నేత కొత్త జన్మదిన వేడుకలు



**ఎల్బీనగర్ నీలగిరి వార్త (మే 12):**
ఎల్బీనగర్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలను అభిమానులు పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు.అనంతరం రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బొంగు రఘు గౌడ్, షకీల్ మీర్జా, రామాంజనేయులు గౌడ్ జోగి తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజారిటీతో గెలిపించిన వారందరికి ధన్యవాదాలు



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
సిద్దిక్ నగర్ ఓనర్స్ నిన్నటి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించిన సిద్దిక్ నగర్ బస్తీ వాసులందరికీ నా హృదయపూర్వక నమస్కారములు నాకు వెన్నంటి ఉన్న ఇంత విజయాన్ని అందించిన నా అక్కలకు మరి అన్నలకు నా వెన్నంటూ ఉంటూ అపూర్వ విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి శిరసు వంచి నమస్కరించి వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాను అదేవిధంగా నాతోటి ఎన్నికలలో పోటీపడ్డ మిత్రుల అందరికీ కూడా నా హృదయపూర్వక అభినందనలు నేను బస్తిలో నాపై పోటీ చేసిన మిత్రులందరినీ కలుపుకొని సిద్దిక్ నగర్ అభివృద్ధి కోసం పాటుపడతానని మీకు తెలియపరచుచున్నాను అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీయొక్క సమస్యలపై అధికారులకు విన్నవించుచు సమస్య పరిష్కారం కోసం పాటుపడతానని తెలియపరచుకుంటున్నాను బస్తీ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి జనరల్ సెక్రటర్ రవీంద్ర రెడ్డి(లడ్డు) మరియు ట్రెజర్ విష్ణు వర్ధన్ గెలిచిన శుభసందర్భం బస్తీ వాసులకు పేరు పేరు మా ధన్యవాదాలు....


# స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితోనే కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనులకు ముందడుగు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**
ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతులకు 1లక్ష ఎకరాలకు సాగు నీరు అందించి నియోజకవర్గ పంట భూములను సస్యశామలంగా చూడాలనే సంకల్పంతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ .ఎల్లారెడ్డి ప్రజలు %ఉ% రైతులు తమ కృతజ్ఞతగా సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, %ఉ% ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. రైతుల ప్రయోజనాలను గుర్తించి కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రజల నుంచి ప్రేమ, గౌరవం, ఆశీర్వాదాలు వెల్లువెత్తుతున్నాయి.



# ప్రజాస్వామ్య బద్ధంగా రాష్ట్ర మున్నూరు సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఎన్నికలు నిర్వహిస్తాం

**డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మున్నూరు కాపు రాష్ట్ర సంఘం అధ్యక్షులు**



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు మున్నూరు కాపు రాష్ట్ర సంఘం అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నుండి మండల, గ్రామ స్థాయి నియోజకవర్గం జిల్లాస్థాయి అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల వరకు పూర్తిగా సేకరించిన ఎన్నికల లిస్టును అపెక్స్ కమిటీ గౌరవ చెర్మన్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అపెక్స్ కౌన్సిలు చైర్మన్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాజీమంత్రి వర్యులు గంగుల కమలాకర్ వద్దిరాజు రవిచంద్ర కు అప్పగిస్తామని తెలిపారు. అపెక్స్ కౌన్సిల్ ద్వారా ఎన్నికల అధికారులను నియమించి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నామని ఇప్పటికే హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశామన్నారు రాష్ట్రం మొత్తం ఒకేసారి నియోజకవర్గాల వారిగా ఓటింగ్ నిర్వహించే విధంగా కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు వేములవాడ నియోజకవర్గానికి ఎన్నికల డేటా నివేదిక అందించేందుకు కమిటీ ఏర్పాటు చేసామని అన్నారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమరయ్య అధ్వర్యములో మారం కుమార్ కూరగాయల మల్లేశం గోస్కుల రవి మార్గం సత్తయ్య గసికంటి వేణు, ఎర్రం నరసయ్యలతో ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీని నియమించామని తెలిపారు. ఇక కేంద్రం నిర్వహించే కులగల సర్వేలో తప్పనిసరిగా ప్రతి మున్నూరు కాపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ సంఘం అధ్యక్షుడు ఇప్పపూల అజయ్ కూరగాయల కొమరయ్య మారం కుమార్ గోస్కుల రవి కూరగాయల మల్లేశం కొండ కనకయ్య నరసయ్య నామాల పోశెట్టి మాసం రత్నాకర్ బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**
లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో గల పద్మ అపార్ట్ మెంట్ నందు అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి, క్రొవ్వొత్తి వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య అధర్ హబీబ్ సిద్ధిఖి, స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, , హెచ్ సి యు అతిథులుగా డాక్టర్ %ది.జ%. రామన్న సత్యసాయి సేవా సమితుల కన్వీనర్, %జు%. దేవానంద్ యాదవ్ - సోషల్ వర్కర్ లు విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ "ప్రపంచ ఆరోగ్య సంస్థవారు మే 12వ తారీఖున ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరము 'మన నర్సులు - మన భవిష్యత్తు' అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. మానవులకు సేవ చేయడానికి భగవంతుడు కల్పించిన అవకాశమే వైద్య రంగం. దీనిలో ప్రధానమైనది నర్సింగ్ వృత్తి. రోగులకు వైద్యులు ఇచ్చే ఔషధము ఎంత ముఖ్యమో, నర్సులు చేసే సేవకూడా అంతే ముఖ్యం" అని అన్నారు. " ఫ్లోరెన్స్ నైటింగేల్ 1812 మే 12వ తేదీన ఇటలీలో ఒక సంపన్న కుటుంబంలో జన్మించింది. ఆ రోజులలో వైద్యశాలలు శుచి, శుభ్రతలు లేకుండా అధ్వాన్న స్థితులలో ఉండేవి. నైటింగేల్ తన తల్లిదండ్రుల అభీష్టానికి వ్యతిరేకంగా సేవ చేయడానికే నర్సింగ్ వృత్తిని ఎంచుకొని జర్మనీ, ఐర్లాండులలో పనిచేసి అక్కడ వైద్యశాలల పరిస్థితులలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి మెరుగు పరిచింది. తిరిగి లండను వచ్చి అక్కడి హాస్పటళ్ళలో పరిశుభ్రతకు ప్రాధాన్యతతో పాటు రోగులకు పౌష్టికాహారాన్ని అందించే ఏర్పాటు చేసింది. 1854 క్రిమియాలో ఘోర యుద్ధం జరిగింది. తోటి నర్సులను కూడగట్టుకుని ఆ యుద్ధంలో క్షతగాత్రులైన సైనికులకు నిరుపమానమైన సేవలు అందించింది. ఎంతో గుండె నిబ్బరముతో చిమ్మ చీకట్లలో చిరుదీపం వెంట తీసుకొని వెళ్ళి రోగులకు సేవలందించి, వారిలో బ్రతుకుతాము అనే ఆశలు చిగురింపజేసింది. వారి ముఖముపై చిరునవ్వు ఆమె చేతిలోని దీపం లాగా వెలిగేది. రోగులకు కావలసిన మందులు, పరికరాలను పంపమని ఆనాటి ప్రభుత్వానికి అర్జీలు పంపేది. రోగులకు ఆసుపత్రిలో చోటు సరిపోకపోతే అధికారులను ఒప్పించి పాత ఇళ్ళను, పాత భవనాలను ఆసుపత్రులుగా మార్చేది. 'త్రాగుడుకు డబ్బు ఖర్చు పెట్టకండి. ఆ డబ్బును మీ



ఇంటికి పంపితే ఇల్లు గడుస్తుంది కదా' అని రోగులకు హితబోధ చేసేది. గ్రంథాలయాలు, చదువుకునే గదులు అందరికి అందుబాటులో ఉండేటట్టు చూసి అక్షరాస్యతను పెంచింది. ఆమె నోట్స్ ఆన్ హస్పటల్స్, నోట్స్ ఆన్ నర్సింగ్ అనే గ్రంథాలను వ్రాయడమే కాకుండా విక్టోరియా రాణికి అలాగే ప్రభుత్వ అధికారులకు హాస్పిటల్స్ బాగుకొరకు అభ్యర్థనలను పంపేది. నాటినుండి నర్సింగ్ వృత్తికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం ప్రారంభమయింది. 1860 సంవత్సరము జూన్ 24న ట్రైనింగ్ స్కూల్ ఫర్ నర్సెస్ అనే సంస్థను లండనులో స్థాపించింది. ఆమెను మదర్ ఆఫ్ మోడ్రన్ నర్సింగ్ గా గుర్తించారు. ఆవిడ భారతదేశానికి కూడా యితోధిక సేవలందించారు. 1859వ సంవత్సరములో విక్టోరియా రాణి ఆరోగ్య సంస్కరణల కొరకు ఒక కమీషనును నియమించింది. ఫ్లోరెన్స్ నైటింగేల్ సూచనలు, సలహాల మేరకు భారతదేశంలో శానిటరీ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దాని వలన మరణాల రేటు కూడా గణనీయంగా తగ్గింది. ఫ్లోరెన్స్ నైటింగేల్ మరలా పుట్టి నేటి ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితులను మెరుగు పరచాలని కోరుకుందాం. సేవానిరతి గల ప్రతి నర్సులోనూ ఆమె కలకాలం జీవించి ఉంటుంది. నర్సులు, రోగులు గుర్తుంచుకోవలసిన ఆదర్శ మూర్తి ఫ్లోరెన్స్ నైటింగేల్ " అని అన్నారు.
" ఆవిడ నర్సింగ్ వృత్తికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆవిడ జన్మదినమైన మే 12వ తారీఖునాడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాము. నేటి యువ నర్సులు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసికొని, రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలి" అని కోరారు. " కనిపించే దేవుళ్ళు వైద్యులైతే, కాపాడే దేవతలు నర్సులు" అని కొనియాడారు. తదనంతరం నర్సుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవగా భావించి రోగులపట్ల ప్రేమానురాగాలు చూపిస్తూ వివిధ ప్రభుత్వ వైద్యశాలలలో (నిమ్స్, శేరిలింగంపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రంగారెడ్డి జిల్లా ఆసుపత్రి కొండాపూర్, ఏరియా ఆసుపత్రి పటాన్ చెరు, ఐ ఎస్ ఐ ఆసుపత్రి %= జ% పురం, బి హెచ్ ఇ ఎల్ జనరల్ ఆసుపత్రి, హఫీజ్ పేట అర్బన్ హెల్త్ సెంటర్, ప్రభుత్వ బస్తీ దవఖానాలలో, హెచ్ సి యు హెల్త్ సెంటర్, ససి జిహెచ్ ఎస్ సరోజినీ దేవి కంటి ఆసుపత్రి, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి) సేవలందిస్తున్న సేవామూర్తులైన 80 మంది నర్సులకు ఉత్తమ నర్సు పురస్కారాలను (శాలువ, జ్ఞాపిక, పగడి)లతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం %జు%. దేవానంద్ యాదవ్ సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, అమ్మయ్య చౌదరి, కొండల్ రెడ్డి, బాలరాజు, విజయలక్ష్మి, నాగమణి,, సత్యనారాయణ, ప్రేమ్ సింగ్, జిల్ మల్లేష్, ఖాదర్ మొయినుద్దీన్, శివపామిరెడ్డి, ఇమామ్, పాండు, సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళీ నాయక్‌కు అశ్రు నివాళులు







**హయత్ నగర్ నీలగిరి వార్త ( మే 12):**
దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళీ నాయక్ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోతాడని హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ పల్సా నాగరాజు గౌడ్ అన్నారు. సోమవారం సాయంత్రం హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద హయత్ నగర్ ఠాణా హౌస్ అదికారి పల్సా నాగరాజు గౌడ్ అధ్వర్యంలో దేశ సరిహద్దు ప్రాంతంలో పాకిస్థాన్ జరిపిన కాల్పులకు భారత సైనికుడు మురళీ నాయక్ అమరుడయ్యారు. వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్,వీర జవాన్లందరికి సంఘీబావంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించి,,అశ్రు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. పాకిస్థాన్ యుద్ధానికి కాలు దువ్వుతూ సరిహద్దు ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న భారత సైనికుల పై కాల్పుల కు దిగుతుందన్నారు. సరిహద్దు లో జరిగిన హోరా హోరీ పోరులో వీరోచితంగా పోరాడి మురళీ నాయక్ అమరుడయ్యారని అన్నారు.ఈ సందర్భంగా వారి కుటుంబం సభ్యులకు యావత్ భారతీయుల తరుపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, హయత్ నగర్ పరిసర ప్రాంతాల కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బుద్ధ జయంతి శుభాకాంక్షలు యువ నాయకులు సంతోష్ నాయక్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**
బుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని కాంగ్రెస్ యువ నాయకులు సంతోష్ నాయక్ ప్రపంచానికి శాంతి, శాంతి మాత్రమే ప్రపంచాన్ని నడిపిస్తుందని తెలియజేసిన గొప్ప జ్ఞాని పరమాత్ముడు బుద్ధుడని సంతోష్ నాయక్ వెల్లడించడం జరిగింది.



# రాజన్నను దర్శించుకున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ రాజన్న ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూ ర్ణకుంభంతో స్వాగతం పలికినారు శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారికి కోడె మొక్కు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణ మడపంలో అర్చకుకు వేదోక్త ఆశీర్వచనం ఇచ్చారు ఆలయ ఈఓ కె వినోద్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. ఆలయ సూపర్డెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో ఆకస్మిక తనిఖీ

**గోవులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి గోశాల షెడ్లలో**
**ఫాగర్స్ నీటి తుంపర్ల యంత్రాలను**
**ఏర్పాటు చేయాలీ**
**జీవాలకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలి**
**షెడ్లలో నిలువ చేసిన గడ్డిని తరలించి కోడేలకు**
**కేటాయించాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో ఆకస్మిక తనిఖీ**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని గోవుల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆలయ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత ఇతర పదార్థాల నాణ్యత సౌకర్యాలను పరిశీలించి వాటి సంఖ్య పై ఆరా తీశారు.
అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఎండా కాలం నేపథ్యంలో గోవుల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా మేత తాగునీరు విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. వాటికి టీకాలు, ఇతర అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.
**గోవుల వయసు ఆధారంగా...**



గోవుల వయసు ఆధారంగా వాటిని వివిధ షెడ్ లలో పెట్టాలని గోశాలలోని షెడ్లలో ఫాగర్స్ నీటి తుంపర్ల యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని గోవులకు సరిపడా పచ్చిగడ్డిని మరింత అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ తో కూడిన పరికరాన్ని పెట్టాలని తద్వారా కోడెల పంపిణీ అనంతరం వాటి యొక్క లోకేషన్ ట్రాకింగ్ చేయవచ్చని పేర్కొన్నారు. వీటిని త్వరితగతిన సేకరించాలని అధికారులు సూచించారు.అనంతరం గోవులకు గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్లు వేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్ జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి ఆలయ ఏఈవో శ్రీనివాస్ గోశాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన మండల యూత్ అధ్యక్షులు గణేష్



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామం లో ఈరోజు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాలసారం ఐల్లపోచయ్యకి 58000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సోమవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు గణేష్, గ్రామ అధ్యక్షులు కే సాయిలు , గ్రామ యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయం మూసివేత పై ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ క్లారిటీ

**ప్రజలు నాయకులు, అనువంశికుల సూచనలను**
**పరిగణలోనికి తీసుకొని ముందుకు వెళ్తున్నాం**
**ఒకరిద్దరు విమర్శించిన వారిని అనుకూల దృక్పథం**
**లోనే చూస్తున్నాం..**
**విప్పి కుప్ప పెట్టేది లేదు... విస్తరణ మాత్రమే**
**చేస్తున్నాం...**
**శ్రీఘ్ర దర్శనం కల్పించేలా ఏర్పాట్లు. ఆలయం**
**మూసివేత తర్వాత భీమేశ్వర ఆలయంలో**
**దర్శనాలు**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
శృంగేరి పీఠాధిపతుల సలహాలు సూచనల మేరకే రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు సోమవారం వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో వారు మాట్లాడారు ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆలయాన్ని విస్తరిస్తున్నామని వచ్చే భక్తులకు శ్రీఘ్ర దర్శనాన్ని కల్పించే విధంగా ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు ఆలయాన్ని బంది చేసి విస్తీర్ణ పనులు చేయబోమని గర్భ గుడిలో నిత్యం పూజలు జరుగుతాయని అన్నారు భక్తులకు భీమేశ్వరాలయంలో దర్శనాలు



కల్పిస్తున్నామని తెలిపారు. దశాబ్ది కాలంగా వెనుకబడిన ఆలయ అభివృద్ధిని మేము చేస్తుంటే కొందరు వ్యక్తులు అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు ఎవరెన్ని విమర్శించిన మేము వాటిని సానుకూల దృక్పథం తోనే చూస్తున్నామని అన్నారు. అందరి సలహాలతోనే మేము ముందుకు వెళ్తున్నామని ఇంకెవరైనా సలహాలు సూచనలు ఇచ్చినా వాటిని పరిగణలోకి తీసుకొని అభివృద్ధిని కొనసాగిస్తామని అన్నారు.